ప్రజాశక్తి
ఆదివారం 2 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

'వెలిగొండ' నిర్వాసితులకు

త్వరలోనే డబ్బులిస్తాం..

- ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులకు అందజేశాకే నీరు విడుదల
- టిడిపి అధికారంలోకి వచ్చేది లేదు..చచ్చేది లేదు..
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దారవీడు

'వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు త్వరలోనే డబ్బులు కూడా ఇస్తాం.. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ లబ్ధిదారులకు అందజేసిన తర్వాతనే వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం నీరు విడుదల చేస్తామని జగనన్న హామీ ఇచ్చారు' అని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పెద్దారవీడు మండలంలోని దేవ రాజుగట్టు పోలీస్‌స్టేషన్ ఆవరణలో గృహసారథులు, సచివాలయ మండల కన్వీనర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదని, మళ్లీ అధికారంలోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే వస్తుందని చెప్పారు. జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమంలో భాగంగా గహసారథులు, కన్వీనర్లు చేయవలసిన ఐదు అంశాలపై ▶ 2లో

జోరు వాన

ముండ్లమూరు మిర్చికి పట్టలు కప్పుతున్న మహిళలు

- జిల్లాలో పలు చోట్ల భారీ వర్షం
- తడిసిముద్దయిన మిరప కల్లాలు
- పంటలను కాపాడుకొనేందుకు పట్టలు కప్పిన వైనం
- ఆందోళనలో ముదురు పొగాకు తోటల రైతులు
- దర్శిలో వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన స్థానికులు

జిల్లాలో శనివారం మధ్యాహ్నం నుంచి పలు చోట్ల భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా ముండ్లమూరు మండలంలో మిరప కల్లాలు తడిసి ముద్దయ్యాయి. కొందరు రైతులు పట్టలను కప్పి.. కాపాడుకొనేందుకు ప్రయత్నించినా.. కొన్ని చోట్ల పంట తడిసిపోయింది. టంగుటూరులోనూ వర్షం కురవడంతో అక్కడ ముదురు పొగాకు తోటల రైతులు ఆందోళన చెందుతున్నారు. దర్శిలో వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని స్థానికులు కాపాడారు.

టంగుటూరులో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండలంలోని శనివారం సాయంత్రం మూడు గంటల నుండి గంట పాటు జోరువాన కురిసింది. ఈ వర్షానికి మండలంలోని పులిపాడు, రెడ్డినగర్, పసుపుగల్లు, ఉల్లగల్లు, వేముల, వేములబండ, అగ్రహారం, తమ్మలూరు, ఈదర గ్రామాల్లో మిర్చి కల్లాల్లోని మిరపకాయలు తడిసి ముద్దయ్యాయి. కల్లాలోని మిర్చిని కాపాడుకోవడానికి రైతులు పట్టలు కప్పినప్పటికి నీరు నిల్వ చేరి.. మిర్చి పూర్తిగా తడిచిందని మిర్చి రైతులు వాపోయారు. ముండ్లమూరు, పోలవరం, మారెళ్ల, నాయుడుపాలెం గ్రామాల్లో వర్షం భారీగా కురవడంతో ముండ్లమూరు పోలేరమ్మ గుడి వద్ద యాగశాలలో ఆరుగురు పులిజూదం ఆడుకుంటుండగా.. యాగశాల ఒక్కసారిగా కుప్పకూలి.. లోపల ఉన్నవారిపై పడింది. వారికి ఎలాంటి గాయాలూ కాకపోవడంతో ప్రమాదం తప్పింది. భారీ వానకు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

వాగులో కొట్టుకుపోతుండగా..

దరిశి: దరిశిలోని పొదిలి రోడ్‌లో గాంధీనగర్ సమీపాన బాలాజీ వెంచర్‌కు పోయే రోడ్డు వద్ద ఉన్న కాటేరు వాగు శనివారం కురిసిన వర్షానికి ఉధృతంగా ప్రవహించింది. ఈ వాగులో బొద్దికూరపాడుకు బూసిరాజు సుబ్బారావు కొట్టుకుపోతుండగా స్థానికులు కాపాడారు. వాగుపై హైలెవల్ వంతెనను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నష్టాల అంచున ముదురు తోటల రైతులు

టంగుటూరు: టంగుటూరులో శనివారం సాయంత్రం మళ్లీ భారీ వర్షం కురిసింది. ముదురు తోటల పొగాకు రైతులకు తప్ప ఇతరులకు పెద్దగా నష్టం ఏమీ లేదని బోర్డు అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులు మాత్రం అకాల వర్షాలపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ▶ 2లో

బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో అధ్యాపకులతో కలిసి నృత్యం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

5లో ▶

సంఘీభావ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలపై

14 నుంచి ప్రచార యాత్ర

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14 నుండి బాపట్ల జిల్లాలో జరిగే ప్రచారయాత్రలు జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో రమాదేవి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వ విధానాలపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారం బాపట్ల జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు. దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలు, రైతాంగం, కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ధరలు పెద్దఎత్తున పెరుగుతున్నాయన్నారు. కూలీల వేతనాలు కరిగిపోతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగ సంస్థలు కార్పొరేట్ వాళ్లకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపికి దోస్తీగా ఉన్న వైసీపీ ప్రభుత్వం విశాఖ స్టీల్ పట్ల రెండు నాలుకల ధోరణి అవలంబిస్తోందన్నారు. పోలవరం నిర్వాసితులను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు కూడా బిజెపి విధానాల పట్ల గట్టిగా మాట్లాడుతున్న పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా బాపట్ల జిల్లాలో జరిగే యాత్రలకు సిపిఎం శ్రేణులు ఉత్సాహంగా ▶ 2లో

విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాలి

కేంద్ర కార్మిక సంఘాల సంఘీభావ కార్యక్రమం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి బస్టాండ్ దగ్గర సంఘీభావ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్.చౌదరి, ఏఎఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎంఎస్.సాయి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్.మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం పెద్దఎత్తున పోరాడాలని ఉద్యోగులు, కార్మికులకి పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటం ప్రారంభించి 700 రోజులు అవుతుందన్నారు. విశాఖపట్నంలో ప్రతిరోజూ నిరాహార దీక్షలు, అనేక పోరాటాలు, ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటియుసి నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.రాంబాబు. టి.మహేష్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, ఆటో యూనియన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి, నాయకులు పోలేరయ్య పాల్గొన్నారు.

'వెలిగొండ' నిర్వాసితులకు త్వరలోనే డబ్బులిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

ముందుగా మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చినటువంటి స్టిక్కర్ను ప్రతి గృహానికీ అంటించాలన్నారు. కార్యకర్తలు, నాయకులు నిరాశ పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. మీ ఆలోచన విధానాలన్నీ ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని, ఆయన త్వరలోనే అందరికీ న్యాయం చేస్తారని చెప్పారు. నష్టపోయిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ నుంచి అన్ని సహాయ సహకారాలు జగనన్న అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి వైసిపి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జార్జ్ విద్యా సంస్థ చైర్మన్ విశాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంచగోర్ల పిచ్చయ్య యాదవ్, జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురువయ్య, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

14 నుంచి ప్రచార యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ప్రచార జాతాలో భాగంగా కేంద్రప్రభుత్వం ప్రజలపై వేసిన భారాలను ఉపసంహరించుకోవాలన్నారు. జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ బాపట్ల జిల్లా ఏర్పడి యేడాదైనా ఎటువంటి పురోగతీ లేదన్నారు. జిల్లా లో ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సమగ్రంగా ఏర్పాటు జరగలేదన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.వినోద్, టి కృష్ణమోహన్, సిహెచ్ మణిలాల్, ఎన్ బాబూరావు, సిహెచ్ మజుందార్, కె శరత్‌బాబు పాల్గొన్నారు.

జోరు వాన

(మొదటిపేజీ తరువాయి)

కొణిజేడు, కందులూరు, కారుమంచి, మల్లవరప్పాడు, సూరారెడ్డిపాలెం తదితర గ్రామాలలో ముదురు తోటలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే దాదాపు 7, 8 క్యూరింగ్ ల దశలలో పొగాకు కాల్పు జరిగి పొగాకును అమ్ముకునేందుకు రైతులు బేళ్లు కట్టుకొని సిద్ధంగా ఉన్నారు. పొగాకు బేళ్ల కొనుగోళ్లకు సిద్ధంగా ఉన్నప్పటికీ కొట్టుడు దశలోనూ పొగాకు భారీగానే తోటలపై ఉంది.

శింగరాయకొండ: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. రైతులు పొలాల్లో ఉన్న వడ్ల కల్లాలు వద్దకు వెళ్లి.. పరదాలు కప్పారు. పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి గ్రామాల్లో ఉన్న ఉప్పుకోటారు రైతులు కూడా వర్షం రాకతో ఆందోళన చెందారు. వర్షం దెబ్బకు శాంతి థియేటర్ వద్ద వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించింది.

పొదిలి: శనివారం మధ్యాహ్నం పొదిలి ప్రాంతంలో ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు మండలంలోని పలు గ్రామాలలో పిడుగులు పడ్డాయి.

తహశీల్దారు లక్ష్మీనారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

అజాత శత్రువు తహశీల్దారు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-మద్దిపాడు: స్థానిక తహశీల్దారు జె లక్ష్మీనారాయణ అజాత శత్రువు, మిత భాషి అని ఇనమనమెల్లూరు ఎంపీటీసీ సభ్యులు వాకా కోటిరెడ్డి తెలిపారు. స్థానిక కల్యాణ మండపంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. తహశీల్దారు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అప్పారావు, పోతినేని శ్రీనివాసరావు, బెజవాడ రాము, కార్యాలయ సిబ్బంది డీటీమీనా ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, అనూష, విఆర్ఓలు రమణ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు: పశుపోషకులు పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగులుప్పలపాడు పశువైద్యశాల ఏడిఏ నాగభూషణం తెలిపారు. శనివారం మండలంలోని మాచవరం గ్రామంలో పశు విజ్ఞాన బడి, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 గేదెలకు సూడిపరీక్షలు 35 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా 250 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనగంటి సీతారావమ్మ వెంకట రమణారెడ్డి, అమ్మనబ్రోలు పశువైద్యశాల వైద్యాధికారి జివి సురేఖ, సివిఎస్ శైలజ, జెవిఓ ఏహెచ్‌లు ప్రసన్న, మంజుల, రంగనాథ్, మహేష్, వెంకట్రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు సంపూర్ణ పారిశుధ్యం సాధించాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం: కొత్తపట్నం మండలం కే. పల్లెపాలెం గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (స్థానిక శిక్షణ కేంద్రం)వద్ద 5వ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు, పాకల గ్రామ పంచాయతీలు.. తాళ్లూరు మండలంలోని బొద్దికూరపాడు, జయవరం గ్రామపంచాయతీలకు చెందిన 44 మంది పంచాయతీ సిబ్బందికి జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలు పరచాలనే అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి సుజాత, ఈవో ఆర్డీలు ఎ. బాలచెన్నయ్య, అంజలీదేవి, ప్రసన్నకుమార్, జిల్లా రిసోర్స్ సిబ్బంది, చక్రధరరావు, ఖాజావలి, గ్రామ సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు, సంబంధిత సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ మండల నాయకులు కనపర్తి సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, షైక్ ఖాసీం సంయుక్తంగా కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసులను, అమలు చేయాలని, కేరళ తరహా రైతు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు రేట్లు కోసం, కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేసి రైతులతో కమిటీని నియమించాలని కోరారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని గ్రామ స్థాయిలో అన్ని పంటలకు వర్తింపచేయాలని అన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు నగరం సంతపేట కాపురస్తులు బి.ఎల్. శివ పార్వతి భర్త చెంచురాజు లకు చెందిన ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంటు నెంబర్ 6948/2007 పోయినది. తన ఇంటి వద్ద నుండి తేది 30.03.2023 న కొత్తపట్నం బస్టాండ్ వద్ద గల మా బంధువుల ఇంటికి పోవుచుండగా మార్గమధ్యంలో చూసుకొనగ ఒరిజినల్ డాక్యుమెంట్ కనపడలేదు చుట్టుపక్కల వెతికినను దొరకలేదు. ఒరిజినల్ డాక్యుమెంటు దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
బి.ఎల్. శివపార్వతి భర్త చెంచురాజు,
సంతపేట, ఒంగోలు,
ఫోన్ నెంబర్ 9885211126

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 154/2020

బోడపాటి హనుమంతరావు ....వాది

Vs

నవులూరి శేషమ్మ వగైరా ....ప్రతివాదులు

టు,
డి3 – నవులూరి రాంబాబు, తండ్రి హనుమయ్య, వితలాపురం గ్రామం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రాంసరీనోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తేది: 17-04-2023 ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా కాని పీదరు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో దావాని మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 17-04-2023

వి. రంగా, బి.ఎ.బి.ఎల్.,
అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9849567355

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెంబర్ 17/16

మల్లినేని శ్రీనివాసరావు వగైరా ...వాదులు

వర్సెస్

మల్లినేని సుబ్బులు వగైరా ...ప్రతి వాదులు

To
డి6
గుండ్లవల్లి వెంకటేశ్వర రెడ్డి, తండ్రి నాగిరెడ్డి,
Door No: 3-198(a), సత్యనారాయణపురం,
ఒంగోలు

పై నెంబర్ న వాదులు మీపై దావా దాఖలు చేయగా దావాలో నీ నోటీస్ నిమిత్తం తేదీ 10.04.2023 కి వాయిదా అయి ఉన్నది కావున నీకేమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకునవలెను లేనియెడల మి పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
జి. చంద్రశేఖర్,
వాదుల తరపు న్యాయవాది,
ఒంగోలు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓఎస్ నెం: 753/2019

తేళ్ళ అరుణ ...వాది

వర్సెస్

తేళ్ళ సుబ్బాయమ్మ ...ప్రతివాది

టు,
తేళ్ళ సుబ్బాయమ్మ, భర్త సుబ్బారావు,
ఆర్/ఓ ఇడపలపాడు గ్రామం, ఇంకొల్లు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీకు నోటీసులను ఈ కోర్టు ద్వారా పలుమార్లు పంపినప్పటికీ మీరు తీసుకొనకపోవటంచేత శ్రీ కోర్టు వారు నోటీసు నిమిత్తం ఆర్డరు వేసిఉన్నారు. కావున మీ హాజరు నిమిత్తం తేది: 11-04-2023 తేదీన వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గానీ లేదా మీ లాయరు ద్వారా గాని పై కోర్టునకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము. అట్లు కాని పక్షంలో మీకు పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా: 11-04-2023

ఇట్లు
కరవది రాఘవరావు
అరిగ శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు.
ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 98/2016

బండి శీతారావమ్మ ....వాది

Vs

బండి బాలకోటరెడ్డి వగైరా .... ప్రతివాద్లు

టు,
డి5 – పిట్టం రమణ, భర్త వెంకటేశ్వరరెడ్డి
వేముల గ్రామం, ముండ్లమూరు మండలం,
ప్రకాశం జిల్లా.
డి6 – లగడపాటి వీరఅంజలి భర్త శివయ్య
పెరుమాళ్ళపల్లి గ్రామం, వినుకొండ మండలం,
పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో 5, 6 ప్రతివాదులకు దావా సమన్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై దావాలో మీ హాజరు నిమిత్తం తేది: 10-04-2023కి వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు తేది:10-04-2023 ఉదయం గం॥10-30 ని॥లకు హాజరు అయి మీరు స్వయంగా కానీ పీదరు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 10-04-2023

వి. రంగా, బి.ఎ.బి.ఎల్.,
అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా,
సెల్ : 9849567355

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : MARKAPUR
I.P. NO: 25/2020

1) NATUKULA KOTI LINGAIAH and OTHERS ... PETITIONERS

Vs

1) MANCHIKANTI VENKATA RANGA SUBBARAYUDU, Prop. Of PADMAJA JUWELLERIES.
2) DOGIPARTHI SWAMY GUPTA and OTHERS ... RESPONDENTS

To,
R1. MANCHIKANTI VENKATA RANGA SUBBARAYUDU, Prop. Of PADMAJA JUWELLERIES, S/o SRINIVASA RAO, NAKKA VARI VEEDHI,
R/o. BESTAVARIPETA, (VILLAGE) and (POST) PRAKASAM, Dt.

PLEASE TAKE INSOLVENCY PETITION NOTICES IN THE ABOVE I.P FOR YOUR APPEARANCE BEFORE THE SENIOR CIVIL JUDGE COURT, MARKAPUR ON **10-05-2023 at 10:00 A.M.** FOR YOUR OBJECTIONS IF ANY IN PERSON OR BY AN ADVOCATE IN THE ABOVE SAID COURT WITHOUT FAIL ON THAT DATE. IN CASE OF YOUUR ABSENCE ON THE ABOVE SAID DATE BEFORE THE ABOVE SAID Hon'ble COURT THE MATTER WILL BE DECIDED IN YOUR ABSENCE AS PER RULES IN FORCE.

(BY ORDER OF THE COURT)

T. SIVA PRASAD, BSC, LLB
GANDHI BAZZAR,
ADVOCATE FOR PETITIONERS,
MARKAPUR.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
(MATTER RELATING TO SALE OF PROPERTY BELONGS TO THE MINOR WARD NAMELY SURE SRINIVAS)
G.W.O.P.No. 5/2023

సురే పద్మజ ...పిటిషనరు

Vs

NIL ...రెస్పాండెంట్లు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషను సురే శ్రీనివాస్ మైనరు అయినందున సదరు మైనరు శ్రీనివాస్ తాలూకు పిటిషన్ షెడ్యూల్ దాఖల ఆస్తిలో సగం భాగమును అమ్ముటకు పై నెంబరు పిటిషను శ్రీయుత కోర్ట్ వారి యెదుట దాఖలు చేయగా సదరు విషయంపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న ఎడల పై శ్రీయుత కోర్టు వారి ఎదుట తేది: 17-04-2023న ఉదయం గం: 10.30లకు హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకొనేది.

షెడ్యూలు

Prakasam District - Kanigiri Sub District- Kanigiri Mandalam- Kanigiri Nagara Panchayati- Survey number 438-hlaf in an extent of 282.29 sq yards- situated within the following boundaries:-

East: House belongs to Pilli Lakshmi Narayana
South: Site belongs to Orpu Thirupathiah etc.,
West: A schedule property fell to the share of Sure Lakshmi Devi and Sure Mahesh.
North: Road

Under the above boundaries 141.145 sq yards or 118.015 meters site with all easementary rights.

వాయిదా తేది: 17-04-2023

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు,
చక్కా బాలచెన్నయ్య,
షేక్ ఇర్షాద్ అహ్మద్,
పెన్నా నాగరాజు,
న్యాయవాదుల, ఒంగోలు.

వేలం నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No. 27 / 2015
O.S.No. 289 / 2008 గా

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారికోర్టు డిక్రీ

కామని చెన్నకేశవ రావు - DHR / వాది

Vs

కొల్లి జోషి బాబు - JDr / ప్రతివాది

To,
కొల్లి జోషిబాబు, S/o **వెంకట రావు,** హిందూ, వయస్సు సుమారు 38 సంవత్సరములు, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని డిక్రీ హోల్డరు తనకు JDr వద్ద నుండి రావలసియున్న పై ఇ.పి. దాఖలా బాకీని జె.డి.ఆర్.కు చెందియున్న దిగువ ఇ.పి. షెడ్యూలు ఆస్థిని వేలం జరిపించి ఇప్పించమని కోరగా పై కోర్టు వారు దిగువ ఇ.పి. షెడ్యూలు ఆస్థిని DHR బాకీ వసూలు నిమిత్తం **తేది: 3-5-2023 న ఉదయం 10.30 నిమిషములకు** వేలం జరిపించెదరు. కావున ఆసక్తి కలిగిన ప్రజలు ఎవ్వరైననూ పై తారీఖున పై కోర్టు నందు, పై కోర్టు వారి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా:- సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్ :- సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామ ఏరియా - 3వ బ్లాకు- పట్టా నెంబరు 198 - సర్వే నెంబరు:108/3 లోని మొత్తం AC: 2.94 సెంట్లు లోని 73 చదరపు గజాలు లేక 61-32 చదపు మీటర్లు స్థలం మరియు సదరు స్థలంలో నిర్మించియున్న 390 చదరపు అడుగులు RCC మిద్దె ఇల్లు, డోరు నెంబరు:3-138 సమీపమున గల అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో కలిపిన ఆస్తికి **హద్దులు:- తూర్పు:** నీరుతి శ్రీనివాసులు వగైరాల ఆస్థి ఈ దిశకొలత 41 అడుగులు, **దక్షిణం:** పెరుగు నారాయణ వగైరాల ఆస్థి ఈ దిశకొలత 16 అడుగులు, **పడమర :** మంచికంటి కిచ్చెమ్మ ఆస్థి ఈ దిశకొలత 41 అడుగులు, **ఉత్తరం:** బజారు ఈ దిశకొలత 16 అడుగులు

DHr విలువ **రూ.2,50,000/-**
కోర్టు అమీన్ విలువ : **రూ.5,25,000/-**
SRO సింగరాయకొండ వారి విలువ **రూ.7,23,500/-**

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **98489 58533**

ప్రణాళిక లేకుండా రోడ్డు నిర్మాణ పనులు

బేరాలు లేక వ్యాపారుల ఇక్కట్లు ● ఇబ్బంది పడుతున్న ప్రజలు ● పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు ముందస్తు ప్రణాళిక లేకుండా పనులు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు రాకుండా నియంత్రించారు. దీంతో మెయిన్ బజారులో వ్యాపారాలు లేక వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. సినిమాహాలు సెంటర్ నుంచి జెండా చెట్టు వరకు ఒక విడత నిర్మాణం పూర్తి చేస్తే గంగవరం రోడ్డుకు ట్రాఫిక్ తరలించే అవకాశం ఉండేది. సినిమాహాలు సెంటర్ నుంచి స్తూపం సెంటర్ వరకు ఇరువైపులా క్రాస్ రోడ్‌లో కూడా ప్రజలు

మెయిన్ రోడ్డులో నిలిపేసిన ట్రాఫిక్

ఒంగోలు రోడ్డులో ఆపిన ట్రాఫిక్

రాకుండా దిగ్బంధించారు. పక్క వీధికి వెళ్లాలన్నా కూడా మొత్తం తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాగునీరు ఆటోలు రావాలన్నా కూడా రాని పరిస్థితి నెలకొంది. రోడ్డు నిర్మాణం అవగాహన లేకుండా ఇలా చేయటమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ పనులు ప్రారంభించి 20 రోజులు అవుతుంది. బేరాలు లేక వ్యాపారాలు లేక అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమాహాలు సెంటర్ నుంచి జెండా చెట్టు వరకు 2 విడతలుగా రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవి. మెయిన్ రోడ్డు

గంగవరం రోడ్డులో కట్టిన కర్రలు

నుంచి నేరుగా గంగవరం రోడ్డు మీదుగా ట్రాఫిక్ మళ్లించే అవకాశం ఉంది. అలా కాకుండా గంగవరం రోడ్డు, మెయిన్ రోడ్డు మొత్తం మూసి వేయటంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. వ్యాపారాలు దెబ్బతిన్నాయి. వేలకు వేలు అద్దె చెల్లించాలని దుకాణదారులు లబోదిబోమంటున్నారు. ఇన్ని జరుగుతున్నా పాలకులు కానీ, అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ ఆపేసి అడ్డ రోడ్డులు మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నా పట్టించుకున్న నాథుడు లేడనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

బొలెరో-స్కూటీ ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఎదురెదురుగా వస్తున్న బొలెరో వాహనం, స్కూటీ ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన పెద్దదోర్నాల మండలంలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఇష్టకామేశ్వరి దేవాలయం రహదారి సమీపంలో శనివారం చోటు చేసు కుంది. బాధితుల కథనం ప్రకారం.. శ్రీశైలంనకు చెందిన పూజారి శివనాగ ప్రసాద్(45) స్కూటీ పై నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలోని ఓ గ్రామంలో పారువేట కార్యక్రమంలో పాల్గొనేం దుకు పూజా సామగ్రితో బయలుదేరాడు. అలాగే మాచర్ల నుంచి శ్రీశైలం వెళ్లేందుకు బొలెరో వాహనంలో కొందరు బయలుదేరారు. ఈ క్రమంలో రెండు వాహనాలు శ్రీశైలంలోని ఘాట్ రోడ్డులో శిఖరం సమీపాన గల ఇష్టకామేశ్వరీ దేవాలయానికి వెళ్లే రహదారి దగ్గర్లో అదుపు

బోల్తా పడిన బొలెరో వాహనం

మృతిచెందిన పూజారి శివనాగప్రసాదు

తప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న పూజారి శివనాగ ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో వాహనం కూడా పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన పాతిన ఇనుక రాడ్లు బొలోరో వాహనంలోని కొరతల వెంకటేశ్వర్లు (35) అనే వ్యక్తికి కోసుకుపోయా యి. దీంతో అతను మూడు ముక్కలై అక్కడి కక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిందని తెలుసుకున్న దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఇతర వాహనాలకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ నియంత్రించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-పంగులూరు

పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధిని నివారించేందుకు, పంగులూరు మండలంలోని పశు వులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు, రామకూరు పశువైద్యుడు డాక్టర్ మెల్లెంపూడి మురళీకృష్ణ తెలి పారు. శనివారం ఆయన పంగు లూరులో విలేకరులతో మాట్లాడు తూ, పశువులకు గాలికుంటు వ్యాధి తరచూ వస్తూ ఉంటుందని, దీన్ని పూర్తిగా నివారించేందుకు కషి చేస్తున్నట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి వస్తే పశువులకు నాలుకపై, నోటిలో పుండ్లు పడటం, మేత మేయకుండా నీరసించి పోవటం, కాళ్ల గిట్టలు ఊడిపోవడం, గిట్టలు మెత్తబడి పోవటంతో నడవలేకపోవడం, పుండ్లు పడటం జరుగుతాయన్నారు. కొన్ని చనిపోయే అవకాశాలు కూడా ఉన్నాయని డాక్టర్ మెల్లెంపూడి మురళీకృష్ణ చెప్పారు. ప్రభుత్వం

పశు వైద్యుడు మెల్లెంపూడి మురళీకృష్ణ

మార్చి నెల 25 నుంచి, ఏప్రిల్ నెల 24వ తేదీ వరకు, గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమం ఇచ్చిందని అన్నారు. రామకూరు పశు వైద్యశాల పరిధిలో ఈపాటికే కొండమంజులూరు, భగవాన్ రాజుపాలెం, రామకూరు గ్రామా ల్లో పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని, ఇంకా బయటమంజులూరు గ్రామంలో వేయాలని చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో బయట మంజులూరు గ్రామంలో కూడా టీకాలు పూర్తి చేస్తామన్నారు. పంగులూ రు పశువైద్యశాల పరిధిలో ఉన్న ఏడు గ్రామాల్లో త్వరలో మొదలు పెట్టి ఏప్రిల్ 24వ తేదీ లోపు పూర్తి చేస్తామని చెప్పారు. పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకొని పశువులను కాపాడుకోవాలని డాక్టర్ మురళీకృష్ణ కోరారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామానికి చెందిన మాజీ గ్రామ వాలంటీర్ వయకంటి మస్తాన్ బాషా(25) శనివారం ఉదయం తన మిర్చి పొలంలో అనుమానాస్ప దంగా మృతి చెందాడు. అందిన వివరాల ప్రకారం మస్తాన్‌బాషా శుక్రవారం సాయంత్రం తమకున్న మిర్చి పొలానికి మోటార్ సైకిల్‌పై వెళ్లాడు. పొలం వెళ్లిన బాషా శుక్రవారం రాత్రికి ఇంటికి రాకపోవడంతో, శనివారం ఉదయం బాషా తండ్రి వయకంటి మస్తాన్‌వలి, పొలం వెళ్లి చూడగా మస్తాన్‌బాషా మృతదేహం బోర్లపడి ఉంది. మస్తాన్‌బాషా మోటార్ సైకిల్ పక్కనే పడి ఉంది. మస్తాన్‌బాషా శుక్రవారం సాయంత్రం మిర్చి పొలంలో స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తున్నాడని కొందరు తెలుపుతున్నారు. ముఖం, ఛాతీకి గాయాలయ్యాయి. దీనిని బట్టి అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగశివారెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు మస్తాన్‌బాషా వయకంటి మస్తాన్‌వలికి ఒక్కడే కుమారుడు. ఒక కుమార్తె ఉంది. పొలం వెళ్లి వెంటనే వస్తానన్న తన కుమారుడు శవమై కనిపించడంతో మస్తాన్‌బాషా తల్లిదండ్రులు కాశింబి, మస్తాన్‌వలి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

మృతి చెందిన మస్తాన్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-పొదిలి: ఆగిఉన్న దిచక్ర వాహన చోదకులను బొలెరో వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని కంభాలపాడు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల ప్రకారం.. దర్శి మండలం శివరాజ్ నగర్‌కు చెందిన బండారు నరసమ్మ(60) తన కుటుంబ సభ్యులతో కలిసి రెండు ద్విచక్ర వాహనాలపై కనిగిరి వెళ్తున్నారు. కంభాలపాడు గ్రామం దాటిన తరువాత ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభం కావడంతో రోడ్డు పక్కన చెట్టుకింద ఆగారు. అప్పుడే అటువైపుగా వస్తున ఏపి 39 యుఏ 9980 నెంబరు గల బొలెరో వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్తగా నడుపుతూ చెట్టు కింద ఆగి ఉన్న ఏపి 04 బిఎల్ 0814 నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న నరసమ్మను అక్కడిక్కడే మృతి చెందింది. మరో వ్యక్తి కత్తి రమణయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైస్తవుల పాదయాత్ర

ప్రజాశక్తి-చీరాల

యేసుక్రీస్తు లోక రక్షకుడు అని సమస్త మానవాళి పాప విమోచన కోసం ప్రాణ త్యాగం చేశారని ఆర్‌సిఎం చర్చి ఫాదర్లు గుణశేఖర్, తంబి అన్నారు. క్రైస్తవులు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే గుడ్ ఫ్రైడే శ్రమల దినాలలో భాగంగా శనివారం కారంచేడు ఆర్‌సిఎం చర్చి వద్ద నుంచి చీరాల మరియమ్మ పేటలోని ఆర్‌సిఎం చర్చి వరకు క్రైస్తవులు పాదయాత్ర నిర్వహించారు. సిలువను మోస్తూ క్రీస్తును స్మరించుకుంటూ మహిళలు, పురుషులు, చిన్నారులు, వృద్ధులు పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం చీరాలలోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ ఏసురత్నంతో కలిసి వాక్య పరిచర్య చేశారు. భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, యువజనలు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అల్లీనగరం గ్రామంలోని ప్రధాన రహదారిలో టిప్పర్ ఢీకొని 8 సంవత్సరాల బాలుడు మృతిచెందాడు. ఘటనా స్థలాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్, కొమరోలు ఏఎస్ఐ గోపాలకృష్ణ పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కోటయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

సంతనూతలపాడు గ్రామంలోని నలగట్ల వారి బజారుకు చెందిన టిడిపి నాయకుడు నలగట్ల సుబ్బారావు తండ్రి నలగట్ల కోటయ్య (65) శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వివరం గోవిందయ్య, బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి రంపతోటి అంకారావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు బొడ్డు శంకర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముప్పరాజు శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఎన్ మాధవీలత, బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పి నారాయణస్వామిచౌదరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కంకణాల గోపికృష్ణ, కందుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

చందోలులో వీధి కుక్కల స్వైరవిహారం

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మండలంలోని ఛందోలు గ్రామంలోని జుల్ఫాలంపా వీధిలో ఇంటి ఆవరణలో ఉంచిన గొర్రెలను వీధి కుక్కలు రాత్రి సమయంలో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. ఈ దాడిలో సుమారు నాలుగు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా వీధి కుక్కల సమస్యను పరిష్కరించని కారణంగానే ఈ పరిణామం చోటు చేసుకుందని గ్రామప్రజలు అంటున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో కూడా కుక్కలు వెంబడించి అరవడంతో ఎన్నో ప్రమాదాలు జరిగి ఆసుపత్రి పాలయిన సంఘటనలు కోకొల్లలు అని ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలి అని మండల ప్రజలు కోరుతున్నారు.

వైసిపి పాలనలో కానరాని అభివృద్ధి

ప్రజాశక్తి-బాపట్ల

వైసిపి పాలనలో బాపట్ల నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ఆరోపించారు. శనివారం బాపట్ల జనసేన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. బాపట్ల నియోజకవర్గంలో అసలు ఏమి అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. అభివృద్ధి చేశామని ప్రచారం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని నామన డిమాండ్ చేశారు. సమావేశంలో గోగన ఆదిశేషు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి 6 సెంటర్లలో జరుగుతాయని మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ తెలిపారు. ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్‌ఆర్‌అండ్‌విఎస్‌ఆర్ బాలికోన్నత పాఠశాల, శ్రీ గౌతమి, ఆదర్శ హైస్కూలు, పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పూసపాడు ఎస్‌కెఏవిఎస్ హైస్కూలులో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. 18వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి 12.45 వరకు జరుగుతాయనాన్నారు. సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. సజావుగా పరీక్షలు రాసేందుకు భౌతిక వసతులు విద్యార్థులకు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 909 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారని సత్యనారాయణ వివరించారు.

అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కబడ్డీ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకునేందుకు టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని ఎస్ఐ కె శివప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె మండలంలోని జొన్నవారిపాలెంలో గ్రామంలో మోపిదేవి రాజీవ్ యువసేన ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని సర్పంచ్ తిరుమలశెట్టి శివాజీ తెలిపారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఎస్ఐ శివప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. టోర్నమెంట్‌కు 16 జట్లు తలబడుతున్నాయని అన్నారు. క్రీడాకారులు కబడ్డీ క్రీడలో నైపుణ్యం పెంచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని కోరారు. క్రీడలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న గ్రామపెద్దలను, దాతలను, టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు.

చెరుకుపల్లి తహశీల్దారుగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి తహశీల్దారుగా రేపల్లె తహశీల్దారు డి మల్లికార్జునరావు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహశీల్దారుగా విధులు నిర్వహించిన టి ప్రశాంతి బాపట్ల కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ మేరకు శనివారం టి ప్రశాంతి రిలీవ్ అవ్వగా, డి మల్లికార్జునరావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మండల పరిధిలోని అధికారులతో, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఇద్దరు తహశీల్దార్లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ టీ నిరంజన్‌బాబు, మండల సర్వేయర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుల్లపల్లిలో ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

నేడు గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి అధ్యక్షుడు పైనం ఏడుకొండలరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని మండల పరిధిలోని ఆసరా పథకం లబ్ధిదారులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

బాపట్లలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల: దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ 5న జరిగే కార్మిక, కర్షక ర్యాలీ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ కోరారు. శనివారం శనివారం బాపట్ల పాత బస్టాండ్‌లోని ఆటోస్టాండ్ వద్ద చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో మహా ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐదు లక్షల మందితో ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ధరలను విపరీతంగా పెంచుతుందని ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాల్ని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చేసిందని విమర్శించారు. రైతు గిట్టుబాటు ధర కల్పిస్తారని హామీని నేటికీ అమలు చేయలేదు. విద్యుత్ చట్టం తీసుకొచ్చి విద్యుత్ మొత్తాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వై శ్రీనివాసరావు, మూర్తి, కృష్ణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కొల్లా నరేంద్రకుమార్, రావి శ్రీనివాసరావు, కోశాధికారిగా దగ్గుబాటి రాఘవయ్య చౌదరిని ఎన్నుకున్నట్లు రావి సత్యనారాయణ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు, సభ్యులు అభినందించారు.

పదిలో నూరు శాతం ఫలితాలే లక్ష్యం

ప్రజాశక్తి-పర్చూరు

ఈ నెల 3 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను ప్రత్యేక ప్రణాళికతో సిద్ధం చేసినట్లు పర్చూరు మండలం ఉప్పుటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగతోటి శ్రీనివాసరావు 'ప్రజాశక్తి'కి వివరించారు. జిల్లా విద్యా శాఖాధికారుల సారథ్యంలో నిర్వహించుచున్న విజయస్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా 161 రోజుల ప్రణాళికను రూపొందించామన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామని వివరించారు. ప్రతిరోజూ రెండు సబ్జెక్టుల్లో 20 మార్కులకు పరీక్ష నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు మరలా అదనపు బోధనతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు.

ఉప్పుటూరులో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రణాళికల్లో భాగంగా జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం వారు అందించిన స్టడీ మెటీరియల్, యూటిఎఫ్ వారు తయారు చేసిన స్టడీ మెటీరియల్, సబ్జెక్టు వారిగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ గణిత ఫోరం, భౌతికశాస్త్ర ఫోరం సహకారంతో మోడల్ టెస్టుపేపర్లు, స్టడీ మెటీరియల్స్ చదివిస్తూ విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులయ్యేందుకు ప్రతి విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులకు కొన్ని చాప్టర్లను మాత్రమే చదివిస్తున్నామన్నారు. మొత్తం 32 మంది పదో తరగతి పరీక్షలు రాయనున్నారన్నారు. ఏబిసిడి గ్రూపులుగా విభజించి వారి స్థాయిలను బట్టి ఒక్కో ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకొని పరీక్షలను బాగా రాసేందుకు సన్నద్ధం చేస్తున్నారన్నారు. ప్రీ పబ్లిక్ పరీక్షల్లో నూటికి 98శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, మిగిలిన రెండు శాతంపై దృష్టి సారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

దాతల సహకారం మరువలేనిది: లింగతోటి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు

గ్రామానికి చెందిన ఉరమ చినవీరభద్రం స్వగ్రామంపై ఉన్న మమకారంతో ప్రొజెక్టర్ మరియు హోంథియేటర్ అందించారు. ఎన్నారై గోరంట్ల వాసుబాబు సైన్స్ ప్రయోగశాల పరికరాలను అందజేశారు. ప్రత్తి శ్రీకాంత్ 40 బల్లలు, వైట్ బోర్డులు అందజేశారు. పర్చూరు రోటరీ క్లబ్ వాటర్ ప్లాంటు, బెంచీలు అందజేశారు. రిటైర్డ్ డిఇ పాలేటి సుబ్బారావు లక్ష డిపాజిట్ చేసి పదో తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన వారికి వడ్డీ అందజేస్తున్నాము.

మంచి ఫలితాలు సాధ్యం: ఐ ఈశ్వరి, పదో తరగతి విద్యార్థిని

ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ పదో తరగతిలో ఎవరికి వారు ఒకరికి మించి మరొకరు మంచి మార్కులు సాధించాలనే పట్టుదలతో చదువుతున్నాము. ఉపాధ్యాయుల ద్వారా ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాము. మంచి ఫలితాలు సాధిస్తాము.

ఎప్పటికప్పుడు ప్రణాళికతో సిద్ధం: సిహెచ్ సతీష్, పదో తరగతి విద్యార్థి

పదిలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేస్తున్నాము. ప్రణాళికతో ఉపాధ్యాయులు సహకారంతో చదువుకుంటున్నాము. తల్లిదండ్రుల సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నామన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి కృషి: హెచ్‌ఎం

ప్రజాశక్తి-పిసిపల్లి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణతతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని పిసిపల్లి జడ్‌పి హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులు వారికి ఆసక్తి ఉన్న గ్రూపుల్లో రాణించేందుకు అన్ని సబ్జెక్టులలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు మెట్లు లాంటివన్నారు. ఇక్కడి నుంచే వారు ఎంచుకున్న గమ్యా లను చేరేందుకు మొదటిమెట్టుగా 10వ తరగతి పరీక్షలున్నాయన్నారు. అందువలన విద్యార్థుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని అన్ని సబ్జెక్టులలో తర్ఫీదునిచ్చామని పేర్కొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
మాధవరపు నరసింహారావు, గణిత ఉపాధ్యాయులు

గణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాము. ప్రతిభ గల విద్యార్థులతోపాటు సాధారణ విద్యార్థులకు గణితంలో సరళమైన పద్ధతిలో బోధించడం వలన 100 మార్కులు తెచ్చుకునేందుకు ఎక్కువ అవసరం ఉంది. విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నాము. స్లిప్ టెస్టులు పెట్టడం, అదనపు తరగతులు పెట్టడం వలన విద్యార్థులకు మెరుగైన బోధన అందిందన్నారు. ఎక్కువసార్లు లెక్కలు చేయించడం, గ్రాఫ్‌లు వేయించడం కూడా ఈ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

పాఠశాల స్టడీ అవర్స్‌కు అనుకూలంగా ఉంది
కరణం వసంతలక్ష్మి, 10వ తరగతి విద్యార్థి

ఉపాధ్యాయులు మాకు అర్థమయ్యే విధంగా బోధించారు. చదువుకునేందుకు అనువైన వాతావరణం పాఠశాల ఉంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా మాకు కలిసొచ్చింది. సిలబస్ పూర్తయిన తరువాత రివ్యూ చేయడం, పరీక్షలు నిర్వహించడం మూలంగా పరీక్షలంటేే భయం పోయింది. కష్టమైన పాఠాలను స్టడీ సమయంలో తిరిగి చెప్పించుకున్నాం.

స్టడీ అవర్స్ బాగా ఉపయోగపడుతున్నాయి
గుడూరు సంధ్య, 10వ తరగతి విద్యార్థి

ఉపాధ్యాయులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలనే విషయంపై అవగాహన కల్పించారు. పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ధైర్యం పెంచారు. ఉదయం 8:15 గంటలకు ప్రారంభమైన స్టడీ అవర్స్ సాయంత్రం 5 గంటల వరకు ఉండడం వలన రోజు అన్ని సబ్జెక్టులను రివిజన్ చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఒకసారి రివిజన్ అయిపోయి రెండోసారి కూడా రివిజన్ చేస్తున్నట్లు తెలిపారు. తరగతులతో పాటు స్టడీ అవర్స్ కూడా బాగా ఉపయోగపడుతున్నాయి.

జ్వరం, దగ్గును నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-చీరాల

వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ముందడుగు వేస్తోందని డాక్టర్ తాడివలస దేవరాజు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి చీరాల వారి సహకారంతో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన జ్వరం, నిమ్ము, జలుబు దగ్గు ఉచిత వైద్య శిబిరంలో 70 మంది పేషెంట్లు వైద్య సేవలను పొందారు. అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా మొదటి దశలోని సరైన వైద్యం తీసుకుంటే తక్కువ ఖర్చులో పూర్తి సంపూర్ణ ఆరోగ్యానికి పొందవచ్చని, ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా మంచి వైద్యాన్ని పొందాలని ఫీవర్, షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, రోటరీ క్లబ్ సభ్యులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత విజయాలు

ప్రజాశక్తి-చీరాల: విద్యార్థులు ఉన్నతమైన విద్యతో ముందుకు సాగడం వలన జీవితంలో ఉన్నత విజయాలు సాధిస్తారని నేతాజీ సేవాసమితి ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం పేరాల ఏఆర్ఎం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాల్మన్‌రాజు అధ్వర్యంలో జరిగిన సమావేశంలో 2021-22 పదో తరగతి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ వివిధ రకాల ప్రోత్సాహకాల సాయంతో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యపై దృష్టి సారించాలన్నారు. అనంతరం సమితి అధ్యక్షులు మరియు పాఠశాల పూర్వ విద్యార్థి చుండూరి కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, గాంధీ, చంద్రశేఖర్, పవని భానుచంద్రమూర్తి, సమితి ప్రతినిధులు అలమూరి నాగేశ్వరరావు, మణిబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన సమితి ప్రతినిధులు

యం.డి.యు. ఆపరేటర్ల వేతనాలివ్వాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజాపంపిణీ వ్యవస్థలో పేదలు, అంగన్‌వాడీ సెంటర్స్, పాఠశాలలకు నిత్యావసర సరుకులను సరఫరా చేసే మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లకు జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్లకు 2 నెలలుగా సక్రమంగా జీతాలు పడకపోవడంతో పేదలకు నిత్యావసర సరుకులను శనివారం నుండి పంపిణీ చెయ్యలేమని అధికారులకు తెలియజేసినా నేటికి సమస్య పరిష్కరించక పోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఆపరేటర్లకు ఇచ్చే 21వేల జీతాలు రాకపోవడంతో వాహనం ఇంధనానికి, సహాయకుల జీతాలకు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. బ్యాంకులు చెల్లిస్తాయన్న వాహన బీమా ప్రీమియం భారాన్ని ఆపరేటర్లపై వేశారన్నారు. ప్రభుత్వమే వాహనం బీమా చెల్లించి.. పేదలు,చిన్నారులకు, గర్భిణీలు,పాఠశాల విద్యార్థులకు సరుకులు నిరాటంకంగా సరఫరా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధి రంగంలో వెనుకబాటు

ప్రజాశక్తి-మార్కాపురం

ఆనంద్‌కుమార్‌తో మేడా బద్రీనాథ్

మార్కాపురం ప్రాంతం ఉపాధి రంగంలో వెనుకబాటు ఉందని, మొన్నటి వరకు ఉపాధి కల్పించిన పలకల పరిశ్రమ ప్రస్తుతం అవసాన దశలో ఉందని సూక్ష్మ మధ్య తరహా పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (ఎంఎస్ఎంఇ) కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రినాథ్ ఆ సంస్థ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌కు శనివారం విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలుసుకున్నారు. సత్కరించారు. మార్కాపురం ప్రాంతంలో పారిశ్రామికంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తా..: సిఐ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో నిత్యం అసౌకర్యంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని శనివారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కెవి రాఘవేంద్రరావు అన్నారు. ఆయన నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సహకారంతో ఈప్రాంత సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

5న కృత్రిమ అవయవాల క్యాంపు

ప్రజాశక్తి-పొదిలి

ఈ నెల 5న మార్కాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించతలపెట్టిన ఉచిత కృత్రిమ అవయవాల క్యాంపు కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని పొదిలి టౌన్ వైయస్ఆర్ సిపి దివ్యాంగుల విభాగం నాయకులు తెలిపారు. శనివారం పొదిలి మండలంలో గ్రామాలలో క్యాంపు గురించి ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైయస్ఆర్. సిపి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. కాటూరిపాలెం, మాదిరెడ్డిపాలెం, అక్కచెరువు, మల్లవరం, పోతవరం, కంబాలపాడులో విస్తృతంగా తిరిగి ప్రచారం నిర్వహించారు.

విద్యార్థుల ప్రాజెక్టుల తయారీకి ఏసీఎం ఎంతో ప్రయోజనం..

కంప్యూటర్ చాప్టర్ ప్రారంభోత్సవంలో శ్రీరామప్రభు

ప్రజాశక్తి-టంగుటూరు

కళాశాల విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసుకోవడానికి అసోసియేషన్ కంప్యూటింగ్ మిషనరీ (ఏసిఎం) ఎంతగానో ఉపయోగపడుతుందని హైదరాబాదుకు చెందిన ఏసీఎం చైర్ పర్సన్ చివుకుల శ్రీరామప్రభు అన్నారు. శనివారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏసీఎం స్టూడెంట్స్ చాప్టర్ ను కళాశాల అధ్యాపక సిబ్బందితో కలిసి శ్రీరామప్రభు ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను కళాశాలలో ముస్ముందు మరెన్నింటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీఎం హైదరాబాదు బ్రాంచి ప్రతినిధులు వి మునిరాజు నాయుడు, డెవలప్మెంట్ మెంబర్ టి శ్రీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, కంప్యూటర్ విభాగాధిపతి దారా సురేష్, సిహెచ్ రవీంద్రబాబు, షేక్ హీనా కౌసర్ పాల్గొన్నారు.

'ఆప్కాస్ ఉద్యోగి' అని.. పింఛన్ తీసేశారు..

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

'నాకు చాలా ఏళ్లుగా వికలాంగుల పింఛన్ వస్తోంది. నా భర్త మార్కెట్ కమిటీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయన్ను ఆప్కాస్‌లో చేర్చారు. నెలకు రూ.15 వేలు జీతం. కటింగ్‌లు పోను చేతికి నెలకు వచ్చేది రూ.13 వేలు. ఆప్కాస్ సర్వర్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేశారు. దీంతో మా ఆయన ప్రభుత్వ ఉద్యోగి అనే కారణంతో నాకు పింఛన్ ఆపేశారు. మూడేళ్లుగా పింఛన్ రావడం లేదు. మా ఆయన ప్రభుత్వ ఉద్యోగి కాదు... అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అని శాఖపరంగా లెటర్ పెట్టినా పట్టించుకోవడం లేదు. మీరే ఎలాగైనా న్యాయం చేయండి' అని గద్దలగుంట నెహ్రూబొమ్మ సెంటర్‌లో నివాసం ఉంటున్న తోటపల్లి ఉషారాణి అనే వికలాంగురాలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, స్థానిక కార్పొరేటర్ తాడి కృష్ణలత, ఒడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, స్థానిక వైసిపి నాయకులు కోచూరి శేఖర్, ఓగిరాల వెంకట్రావు, తోటపల్లి సోమశేఖర్, తోటపల్లి వెంకటేష్, కార్పొరేటర్లు ఈదర వెంకట సురేష్‌బాబు, యనమల నాగరాజు, అంబటి ప్రసాదరావు, మాజీ కౌన్సిలర్ ఆరిగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలినేని ఎదుట వికలాంగురాలి ఆవేదన

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

స్థానిక గోపాలనగర్ నాలుగోలైన్ మినిబైపాస్ మీదుగా కమ్మపాలెం మూడో లైన్ వరకు నగరపాలక సంస్థ నిధులు రూ. 26.75లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, నూర్‌బాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సోఫియా, కార్పొరేటర్లు ఎందేటి పద్మావతి, చల్లా తిరుమలరావు, వైసిపి నాయకులు అయినా బత్తిన ఘనశ్యాం, బొమ్మినేని మురళి, తమ్మినేని మాధవి, బాచి, జఫరుల్లా, చెంచురామయ్య, వెంకట్రావు చౌదరి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన..

నగరపాలక సంస్థ నిధులు రూ.17లక్షలతో క్లౌపేట నుంచి రైల్వే స్టేషన్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ గంగవరపు ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

కష్టపడి చదవడం కంటే ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక బూచేపల్లి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాలలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఎమ్మెల్యే టిజెఆర్‌సుధాకరబాబు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులను చూస్తుంటే.. తనకు తన కాలేజీ చదువులు గుర్తుకొస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి ఉన్నత ఆశయాలతో కళాశాల ఏర్పాటు చేశారని, గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ కళాశాలలో మహిళా అధ్యాపకుల కోరికమేరకు వారితో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ యువత అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, ఎ.రామబ్రహ్మం, ఓబులురెడ్డి పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే జగనన్న లక్ష్యం

మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నిధులు విడుదల చేశారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక బూచేపల్లి కల్యాణ మండపంలో శనివారం రూరల్ అండ్ అర్బన్ డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలోని అర్హులైన మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి బి బాబూరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ పిన్నిక మధుసూదనరావు, ఎంపిడిఓ సీతారామయ్య పాల్గొన్నారు.

విచారణ నివేదికను కలెక్టర్‌కు ఇస్తాం..

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలంలోని బండ్ల ఆదెమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేడా ప్రభాకరరావుపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఓ టి.వెంకటేశ్వర్లు శనివారం ఆరోగ్య కేంద్రంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రాథమికంగా విచారణకు వచ్చామని, విచారణలో తమ దృష్టికి వచ్చిన అంశాలను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. మరోసారి డిఎంహెచ్‌ఓ కూడా విచారణకు వస్తారని చెప్పారు. డాక్టర్ మేడా ప్రభాకరరావు తీరుపై వేటపాలెం మండల జడ్‌పిటిసి బండ్ల తిరుమలాదేవి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్‌ఓ శనివారం ఆరోగ్యకేంద్రంలో విచారణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది దగ్గర నుండి లిఖిత పూర్వక వివరణ తీసుకున్నామన్నారు. హాస్పిటల్‌కు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమగ్ర విచారణ అనంతరం అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఓను కలిసి మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌ను తక్షణమే ఇక్కడ నుండి మార్చాలని కోరారు. విచారణలో డిఎంహెచ్‌ఓ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డిఎంహెచ్‌ఓ కార్యాలయ ఇ-సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

- డాక్టర్ ప్రభాకరరావుపై వచ్చిన ఫిర్యాదులపై ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌ఒ వెంకటేశ్వర్లు విచారణ
- సమగ్ర విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు

విచారణ చేస్తున్న ఇన్‌ఛార్జి డిఎంహెచ్‌ఒ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న సర్పంచ్ తాటిపర్తి వనజ

రికార్డులు సరిగా లేనందునే..

సర్పంచ్ తాటిపర్తి వనజ

ప్రజాశక్తి -సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామపంచాయతీలో రికార్డులు సరిగా లేనందువలన ఇప్పటివరకు ఇలా జరిగిందని, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పాలనా అందిస్తున్నా మని సర్పంచి తాటిపర్తి వనజ అన్నారు. శనివారం నాడు సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు తన ఉనికిని కాపాడుకునేందుకు ఇలా చేస్తున్నాయన్నారు. 35 లక్షలు ఎలా మిస్ అయ్యాయో ఆ నాయకులు చెప్పాలన్నారు. సిద్ధాంతపరంగా వస్తే లెక్కలు చూపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పంచాయతీ ఇమేజ్‌ని దెబ్బతీసేందుకు కొందరు ఆడుతున్న నాటకమన్నారు. సమావేశంలో వార్డు సభ్యులు ఎస్.కె కరీం,. ఎస్.కె మూజిబ్, పాదర్తి కోటేశ్వరరావు, తన్నీరు నాగేశ్వరరావు, సునీత పాల్గొన్నారు.

సిఐకి అర్జీ ఇస్తున్న జనసేన నాయకులు

సిఐకు జనసేన నాయకుల వినతి

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ వైసిపి నాయకుల వల్ల తమకు ప్రాణహాని ఉందని, ఆధారాలతో సహ ఎస్‌ఐ ఫిర్యాదు చేశామని, అయినా ఎటువంటి స్పందన రాలేదని, తమరైనా న్యాయం చేయాలని సిఐ రంగనాథ్‌కు జనసేన నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. విచారించి.. న్యాయం చేస్తానని సిఐ హామీ ఇచ్చారు. సిఐని కలిసిన వారిలో సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, పొన్నలూరు మండలం అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్, కాసుల శ్రీనివాస్, సయ్యద్ చాన్‌బాషా, సంకె నాగరాజు, కేశవరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గత నాలుగు సంవత్సరాలుగా దోర్నాల మండల పరిషత్ కార్యాలయ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కాగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదేశించడంతో అల్లు అంజనేయ రెడ్డి నిలిచిపోయిన పనులను తిరిగి పూర్తి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం నూతన పనులకు పంచాయితీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ రవీంద్రారెడ్డి, ఎంపిడిఓ నాసర్‌రెడ్డి, ఎపిఎం పోలయ్య, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

వంట సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో నివాసం ఉంటున్న రామావత్ బాలీబాయి అనే గిరిజన మహిళకు చెందిన ఇల్లు వంట గ్యాస్ లీక్ కావడంతో శుక్రవారం పూర్తిగా దగ్ధమైంది. సుద్దకురవ తాండా పంచాయితీ సర్పంచ్ బి వెంకటేశ్వర్లు నాయక్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి అవసరమైన వంట సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వీరాలకి చెందిన కారంపూడి పద్మిని జనసేన పార్టీలో చేరారు. జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ శనివారం ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు.

97 మందికి ఒక ఉపాధ్యాయుడేనా.?

మండల పరిషత్ పాఠశాల ముందు ఆందోళన చేసిన గ్రామస్తులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అమానుగుడిపాడు గ్రామంలో గల మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో 97 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారికి విద్యను బోధించుటకు గానూ ప్రభుత్వం నలుగురు ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది. అయితే వారిలో ఇద్దరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు వెళ్లారు. మరో ఉపాధ్యాయుడు బీఈడీ చేసేందుకు సెలవుపై వెళ్లారు. దీంతో పాఠశాల మొత్తానికి ఒకే ఒక ఉపాధ్యాయుడు దిక్కయ్యారు. ఆయన పని మీద రాని రోజు మాత్రం పాఠశాలకు సెలవే. ఈ తంతు ఏడాది నుంచి జరుగుతోంది. గ్రామస్తులు విద్యాశాఖాధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదు. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఆ పాఠశాల ఎదుట అందోళన చేశారు. ఉపాధ్యాయులను నియమించకపోతే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎట్టకేలకు విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం చేస్తామని తెలపడంతో ఆందోళనను విరమించారు.

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ముప్పాళ్లలో డిపిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని ముప్పాళ్లలో జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఇంటిపన్నులపై గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. మండలంలో ఇంటి పన్ను వసూలు 60 శాతం మాత్రమే వసూలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఏప్రిల్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 100శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి కె.నాగేశ్వరరావు, సర్పంచ్ కూనం సుబ్బమ్మ, గ్రామ నాయకులు కూనం బ్రహ్మారెడ్డి, కుదురు వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రస్టు ద్వారా చేయూత

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా చేయుతను అందిస్తున్నట్లు తల్లపురెడ్డి ఫౌండేషన్ ట్రస్టు చైర్మన్ తల్లపురెడ్డి ప్రశాంత్‌రెడ్డి, తల్లపురెడ్డి శివశంకర్‌రెడ్డి అన్నారు. తల్లపురెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్ళూరులోని కస్తూరి బా గాంధీ విద్యాలయం, ఎబిసి హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ సుజిత, ఎబిసి హైస్కూల్ కరస్పాండెంట్ తూము శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక శిద్దా ప్రాంగణంలో అభయ కళారాధన సంస్థ ఆధ్వర్యంలో శిద్దా సీతారత్నం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పారిశ్రామికవేత్తలు శిద్దా పెదబాబు, శిద్దా సాయిబాబు, శిద్దా ఆంజనేయవరప్రసాద్ ప్రారంభించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత 12 ఏళ్లుగా శిద్దా సీతారత్నం జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమలంలో అభయకళారాధన అధ్యక్షులు మద్దాళి మాధవరావు, యువ పారిశ్రామికవేత్తలు నూకల సుబ్రహ్మణ్యం, నూనె శివనాగేశ్వరరావు, గట్టుపల్లి రాముడు, కె.వెంకటరావు, చలువాది కృష్ణ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని వైసిపి మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, మండల నాయకులు గుమ్మా యల్లేష్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్, పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు యలకపాటి ఇశ్రాయేలు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పామూరు

కస్తూరిబా గాంధీ విద్యాలయం బాలికలకు ప్యాడ్‌లు, పెన్నులు, ఎరైజర్లు పంపిణీ చేసినట్లు పాఠశాల ఇన్‌ఛార్జి హెప్సీబా తెలిపారు. ఆంధ్రప్రజాసమితి ఆధ్వర్యంలో శ్రీ సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆర్థిక సహాయంతో శనివారం 10వ తరగతి విద్యార్థినులకు పంపిణీ చేశారు. నాగులవరం సర్పంచ్ కేశవరావు చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు.

పెద్దదోర్నాల: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం వసంత జూనియర్ కళాశాల చైర్మన్ భట్టు రమణారెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలకు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-పామూరు

ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ కూలీలు కాపాడుకోవాల్సిన అవసరమెంతో ఉందని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏటా వీరనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని నుచ్చుపొద, ఎల్‌ఎన్‌పురం, మోపాడు, తూమాటువారిపల్లి గ్రామాలలో ఇంటింటి కరపత్రాలు పంపిణి చేసి గ్రూపు మీటింగులు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మన్నె రవీంద్ర

కలసికట్టుగా పార్టీని బలోపేతం చేద్దాం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిముల్లా

ప్రజాశక్తి-పెద్దారవీడు

కార్యకర్తలందరినీ కలుపుకొనిపోయే నాయకుడిని తెచ్చుకుందామని, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా ఉండాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిముల్లా అన్నారు. మండలంలోని హనుమాన్‌జంక్షన్ (కుంట)లో మాజీ మండలం కన్వీనర్ వెన్నా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ బలోపేతానికి నిరంతరం కషి చేస్తానన్నారు. పార్టీలో విభేదాలు పెట్టుకుని పార్టీని నాశనం చేయాలని వచ్చిన వారిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రస్తుత ఇన్‌చార్జి తీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. నా చివరి కోరిక టీడీపీ జెండా వైపాలెంలో ఎగరాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్.జిలాని, అంబటి వీరారెడ్డి, సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీముల్లా, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిమ్మ మొక్కలను నరికేశారు..

- న్యాయం చేయాలని బాధితుడి విన్నపం

ప్రజాశక్తి-కంభం రూరల్

అర్ధవీడు మండలం, అర్ధవీడు గ్రామంలో నివసిస్తున్న బంకపల్లి అప్పలస్వామి అనే రైతుకు చెందిన భూమిలో ఆరు నెలల కిందట నాటిన 650 నిమ్మ మొక్కలను రాత్రికి రాత్రి కొందరు నరికి వేయడంపై బాధితుడు శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పాపినేని పల్లె గ్రామంలోని సర్వే నెంబర్ 814/3,815/3 లోని 5.27 సెంట్లు భూమిని 30-11-1996లో దొంత అల్లూరమ్మ అను వారి నుంచి తాను కొనుగోలు చేశానని, ఆ పొలంలో ఆరు నెలల కిందట 650 నిమ్మ మొక్కలను వేల రూపాయలు ఖర్చు పెట్టి నాటానన్నారు. భూమిని అమ్మిన వారే ఆ మొక్కలను నరికి వేశారని, వారి వల్ల లక్ష రూపాయల మేరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై అర్ధవీడు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశానన్నారు. రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అప్పలస్వామికి రక్షణ కల్పించి న్యాయం చేకూర్చాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

5న బాబూజగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-దరిశి

ఈ నెల 5న బాబూజగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని దర్శి తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న బాలినేని దంపతులు, హాజరైన నేతలు

'బాలినేని' దంపతుల ప్రత్యేక పూజలు

హాజరైన వైసిపి రెండు గ్రూపుల నేతలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత సింగరాయకొండ పంచాయతీ లోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు శనివారం నాడు దేవస్థానాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ పాములర్తి మాధవరావు ఈవో పి కష్ణవేణి, ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. దేవస్థానంలో అన్ని గుడిలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన సతీమణి, కోడలు, మనవడితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ అరుణ, వైసిపి వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.

అందరూ వచ్చారు..

బాలినేని శ్రీనివాసరెడ్డి శనివారం వస్తున్నాడని తెలుసుకొని. శింగరాయకొండ మండలంలోని రెండు గ్రూపులుగా ఉన్న వైసీపీ నాయకులు మొత్తం అక్కడకు చేరుకున్నారు. ఇప్పటివరకు ఏ కార్యక్రమమైనా ఒకరు వస్తే మరొకరు రాని వైనంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బాలినేని శ్రీనివాసరెడ్డి వస్తున్నాడని అందరూ అక్కడకు చేరుకున్నారు. కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అందుబాటులో లేనందున ఆయన తరపున నాయకులు అక్కడికి వచ్చి ఏర్పాట్లను చేశారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య కూడా అక్కడకు చేరుకొని అందరితో కలిసిపోయారు. మాజీ మంత్రి బాలినేని రాకతో అందరు నాయకులూ కలిసి కనిపించడం గమనార్హం.

పరీక్షలు బాగా రాయాలి: బాలినేని

ప్రజాశక్తి-శింగరాయకొండ

సోమవారం నుంచి జరిగే పదోతరగతి పరీక్షలను విద్యార్థులు బాగా రాయాలని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం నాడు మండలంలోని మూలగుంటపాడుకు చెందిన గీతం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు కరస్పాండెంట్ జి.లక్ష్మణ రావు ఆధ్వర్యంలో దేవస్థానం వద్ద పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన బాలినేని శ్రీనివాసులురెడ్డి ద్వారా విద్యార్థులకు హాల్‌టికెట్లతో పాటు అట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, శీలం రాము, చుక్కా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాల నివారణకు కృషి: ఎస్ఐ

ప్రజాశక్తి-గ్రోత్ సెంటర్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని మేదరమెట్ల ఎస్సై శివకుమార్ తెలిపారు. నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా గ్రోత్ సెంటర్లో శనివారం వాహనదారులకు అవగాహన కల్పించారు.

పామూరులో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కంభం రూరల్

ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు గాలి వెంకట్రామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం కంభం పట్టణంలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బంకుపల్లి అప్పలస్వామి, రాఘవరెడ్డి, అలవాస్ కమిటీ జిల్లా కార్యదర్శి షంషీర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు కోరారు. శనివారం పట్టణంలో సిఐటియు నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమణమ్మ, నరసమ్మ, బ్రహ్మయ్య, నారాయణ, గరటయ్య, సిహెచ్.లక్ష్మయ్య, ఎస్‌కె ఖాదర్‌వలి, చార్లెస్, తిరుపతయ్య పాల్గొన్నారు.

పామూరు: చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె. మాల్యాద్రి, యేటా వీరనారాయణ, చల్లా వెంకటేశ్వర్లు, 11,12 పంచాయితీ వార్డు మెంబర్లు షేక్ ఇస్మాయిల్, షేక్ మస్తాన్, అల్లాబక్షు, సుభానీ, శ్రీను, మహదేవయ్య, వై మాల్యాద్రి, బాషా, మస్తాన్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం: ఎంపీపీ

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలులో శుక్రవారం గాలి బీభత్సం సష్టించగా పలువురు రైతులకు పంట నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ కామూరి అమూల్య, గిద్దలూరు ఉద్యానవన శాఖ అధికారి శ్వేత మండలంలో పర్యటించారు. మండలంలోని ఎర్ర పల్లి, గోనపల్లి, ఆల్లినగరం గ్రామాలలో అరటి, బొప్పాయి, మామిడి తోటల్లో చెట్లు నేలకొరగగా సంబంధిత రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

విజయశ్రీలో పేదలకు రాయితీతో వైద్యం

ప్రజాశక్తి-ఒంగోలు

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ మరియు విజయ శ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక విజయశ్రీ హాస్పిటల్‌లో రైస్ కార్డు దారులకు 50 శాతం రాయితీతో శనివారం వైద్యసేవలందించారు. ఓపీ విభాగంలో 48 మంది, గ్యాస్ట్రో స్కోపి విభాగంలో 20 మంది, బ్లడ్ టెస్టులలో 35 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన రాయితీతో వైద్యసేవలందిస్తామని పేర్కొన్నారు.

తిరునాళ్ల సందర్భంగా ప్రభల ఏర్పాటు

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని రాజంపల్లి సమీపాన ముసి వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా రెండు వైసిపి, రెండు టిడిపి, జనసేన ఒక ప్రభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రాజంపల్లి వైసిపి విద్యుత్ ప్రభపై ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ ప్రసంగించారు. అదేవిధంగా రాజంపల్లికి చెందిన టిడిపి ప్రభ మీద దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు ప్రసంగించారు. జనసేన ప్రభపై జనసేన జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు ప్రసంగించారు. కొత్తవెంకటాపురంలో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాటంను మద్దిశెట్టి శ్రీదర్ తిలకించారు. కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు బత్తినేని వెంకటేశ్వర్లు, గోళ్లపాటి అచ్చయ్య, విజయ్, కుమ్మిత అంజిరెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, దరిశి నగరపంచాయితీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, పి. వెంకట్రావు, పణిదపు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించిన ఆర్‌డిఓ

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండలంలోని జగనన్న కాలనీలను ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులతో కలిసి శనివారం రేపల్లె ఆర్డీవో ఇళ్ల కాలనీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగన్నాథం పార్థసారథి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్, నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. బేస్‌మెంట్ స్థాయిలోనే ఎగుడు దిగుడు లేకుండా క్రమపద్ధతిలో సమాంతరంగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. రెండు పూటలా ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకూ వాటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను, ఏజెన్సీల నిర్వాహకులను ఆర్డీవో ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన బ్రిక్స్, ఐరన్, ఇసుక, సిమెంట్ కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేందుకు అధికారులు సచివాల సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణాలపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులను ఆర్డీవో జగన్నాథం పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి విజయసారథి సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న రేపల్లె ఆర్‌డిఓ జగన్నాథం పార్థసారథి

న్యాయవాదులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-అద్దంకి

జాతీయ లోక్ అదాలత్ మే 13వ తేదీన జరగనున్న క్రమంలో అద్దంకి కోర్టు సముదాయంలో శనివారం న్యాయవాదులతో సీనియర్ సివిల్ జడ్జి బి బాబునాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురకొండ చంద్రశేఖర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో మరిన్ని ఎక్కువ కేసులు రాజీపడే విధంగా కక్షిదారులకు న్యాయవాదులు తెలియజేయాలన్నారు. లోక్ అదాలత్‌లో రాజీపడితే సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం బుజ్జప్ప, అడిషనల్ జూనియర్స్ జడ్జి ప్రియదర్శిని, సీనియర్ న్యాయవాదులు ఐ వెంకట్రావు, ఇంటూరి హనుమంతరావు, ఎం సుభాష్ బాబు పి రమేషు, జి అంజిరెడ్డి, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'ఆసరా' కార్యక్రమం

ప్రజాశక్తి-అమృతలూరు

అమృతలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం జరుగుతుందని ఎంపిపి రాపర్ల నరేంద్ర కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాట ఇచ్చి మడమ తిప్పని ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమని, అందుకే సంక్షేమ పథకాలు చెప్పినవి చెప్పినట్లు అమలు చేస్తున్నారని తెలిపారు. ఒక పండుగలా జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అందరు ఎంపిటిసిలు, జెడ్‌పిటీసిలు, పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, సొసైటీ డైరెక్టర్‌లు, వార్డ్ మెంబర్‌లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, జిల్లా, మండల, మరియు గ్రామ స్థాయి పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నరేంద్ర కుమార్ కోరారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు మండలంలో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఇఓం వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. పరీక్షలు ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమై, 18వ తేదీతో ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు. మండలంలో సంతమాగులూరు, ఏల్చూరు, చవిటిపాలెం, మక్కెనవారిపాలెం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. 689 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-45 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షిస్తాయన్నారు. విద్యార్థులపై ఇన్విజిలేటర్ల నిఘా ఉంటుందని, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

చీరాలలో యువకుడు దారుణ హత్య

బండరాయి కట్టి కుందేరులో పడేసిన స్నేహితులు - రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-చీరాల: స్నేహం ముసుగులో పాత కక్షలు మనసులో పెట్టుకొని మద్యాన్ని తాగించి మద్యం మత్తులో ఉన్న యువకుడి కాళ్ళు, చేతులు తాళ్లతో కట్టేసి హద్దురాయిను నడుముకి బిగించి కుందేరు నీళ్లల్లో పడేసి అత్యంత దారుణంగా చంపిన ఘటన చీరాల మండలం తోటవారిపాలెం కుందేరులో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం పంచాయతీ వీరయ్యనగర్‌కు చెందిన దోనెపూడి సురేంద్రబాబు(30) అలియాస్ సన్నీకి స్టూవర్టుపురానికి చెందిన విజయ్, శ్రీకాంత్, శివ, అబ్బన, కిషోర్లు స్నేహితులు. గతంలో కిషోర్‌కు, సన్నీకి వివాదం జరగడంతో కిషోర్‌పై సన్నీ దాడిచేయగా తలకు తీవ్ర గాయమైంది. ఈ క్రమంలో నమోదయిన కేసులో సన్నీ జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. ప్రస్తుతం ఈ కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే ఈకేసు విషయమై రాజీ కుదిర్చేందుకు మాట్లాడాలి రమ్మంటూ ఫోన్ ద్వారా సన్నీను విజయ్, శ్రీకాంత్, శివలు గత నెల 29న బయటకు పిలిచారు. తోటవారిపాలెం కుందేరు ఒడ్డున రాత్రి సమయంలో మద్యం తాగించి పథకం ప్రకారం క్రూరంగా దాడిచేసి హతమార్చారు. వెంటనే మృతదేహం నడుముకు బండరాయి కట్టి కుందేరులో పడేశారు. విషయం తెలియని మృతుడు భార్య బెస్త భర్త కోసం అన్ని చోట్ల వెదికినా ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం ఈపూరుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తెల్లవారేసరికి కుందేరులో మృతదేహం కాళ్లు నీళ్లపై తేలుతుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో డిఎస్పీ శ్రీకాంత్, రూరల్ సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ జనార్థన్లు సిబ్బందితో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు సన్నీగా గుర్తించి హత్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అలాగే కేసులోని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ మల్లికార్జునరావు

ఐక్య ఉద్యమాలు అవసరం: వామపక్షాలు

ప్రజాశక్తి-బాపట్ల

దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు ఉమ్మడిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. శనివారం బాపట్ల సిపిఐ కార్యాలయంలో వామపక్షాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు జరిగే వామపక్షాల ఉద్యమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రం పెద్దఎత్తున ప్రజలపై అధిక ధరల భారం మోపుతూ ఆర్థికంగా కుంగదీస్తూ కార్పొరేట్ సంస్థలకు దేశ ప్రయోజనాలను ఫణంగా పెడుతోందని విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సిపిఎం, సిపిఐ పార్టీలు ఉమ్మడిపోరుకు సిద్ధమయ్యాయన్నారు. నెల రోజుల పాటు జరిగే ప్రజా చైతన్య ప్రచార యాత్రలు జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్, టి కృష్ణమోహన్, ఆర్ వినోద్, సిపిఐ బాపట్ల ఏరియా కార్యదర్శి జెబి శ్రీధర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి: డాక్టర్ తాడివలస

ప్రజాశక్తి-చీరాల: పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. చీరాల పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బిరుదు కొల్లయ్య సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్యాడ్స్‌ను విద్యార్థులకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు అందించారు.

ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరుదు కొల్లయ్య, పెరీరా స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న, ఇన్‌ఛార్జి జయలక్ష్మి, పిఈటి అనపర్తి అలేఖ్య, విశ్వసి, కుమారి, అర్చలా, విజయ, రాజేశ్వరి, జెస్సి, సుజాత, స్వాతి, తబితా, లత, ముక్కిందరవు, నళిని, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశం

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలో 17 ప్రైవేట్ పాఠశాలలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి 133 సీట్లు ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి వీరరాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌టిఈ యాక్ట్ 12 (1) సి ప్రకారం ఆ సీట్ల కోసం ఆన్‌లైన్లో నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 10 చివరి తేదీ అన్నారు. మండలంలోని ఐదు సంవత్సరాల పైన ఆరు సంవత్సరాల లోపు వయసుగల పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-రేపల్లె: పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. రేపల్లె మండలం రజుకాల్వ గ్రామంలో చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పాడి రైతులు పశువులు, జీవాలకు చెవి కమ్మలు తప్పక వేయించాలని పేర్కొన్నారు. 112 గేదెలు, దూడలు, 6 తెల్ల పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్టు తెలిపారు. 59 గేదెలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో చీరాల రాజబాబు, సచివాలయం కన్వీనర్ మల్ల మహేష్, మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ తలశిల సీతారామయ్య, పశుపోషకులు పాల్గొన్నారు.

నూరుశాతం ఇంటి పన్ను వసూలు

ప్రజాశక్తి-అమృతలూరు

అమృతలూరు మండలంలో ఇంటి పన్ను నూరు శాతం వసూలు కావడం అభినందనీయమని మండల విస్తరణ అధికారి మరియకుమారి శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

భట్టిప్రోలు ఏపిఎంగా శ్రీమన్నారాయణ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండల సమాఖ్య నూతన ఎపిఎంగా జి శ్రీమన్నారాయణ శనివారం భాద్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన శోభన్ వేమూరుకు బదిలీ అయ్యారు. మండలంలో ఉన్న డ్వాక్రా గ్రూపులకు రుణాలు, రికవరీ, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యే విధంగా చూస్తానని శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు మండల సమాఖ్య సభ్యులు ఆయనకు స్వాగతం పలికి పరిచయ కార్యక్రమం చేపట్టారు.

భట్టిప్రోలు ఎస్‌ఐగా చంద్రశేఖర్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు ఎస్ఐగా అంబటి చంద్రశేఖర్ శనివారం భాద్యతలు చేపట్టారు. ఈయన చీరాల ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు భట్టిప్రోలులో పనిచేసిన ఎస్ఐ వై సురేష్‌ను ఉన్నతాధికారులు విఆర్‌లో ఉంచారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

5న కార్మిక, కర్షక ప్రదర్శనలో పాల్గొనండి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన కార్మిక కర్షక ఢిల్లీ పోరాటం ప్రదర్శనలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఒంగోలు నగర కమిటీ సమావేశం శనివారం జరిగింది. కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు రైతులు ప్రజలు సమస్యలు మరింత జఠలం చేసిందని, వారి కోరికలను ఆమోదించకుండా కార్పొరేట్ సంస్థలు అంబానీ, అదాని వంటి వారి సేవలో మునిగి తేలుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి. రమేష్ మాట్లాడుతూ కార్మికులను యాజమాన్యాలుగా బానిసలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పులు చేసి లేబర్ కోడ్‌ను పార్లమెంట్‌లో తన మంద బలంతో పాస్ చేసిందన్నారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి .మహేష్ మాట్లాడుతూ ఈనెల 5న జరిగే చలో ఢిల్లీ కార్మిక కర్షిక ప్రదర్శనను ఉద్యోగ కార్మికులకు నివాస ప్రాంతాల్లో పని ప్రదేశాల్లో విస్తతంగా ప్రజల్లోకి ప్రచారం చేయాలన్నారు ఈ సమావేశంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎస్‌డి యాసిన్ ,తంబి శ్రీనివాసులు, యు.రత్నకుమారి, జివి సుజాత, కెవి సుబ్బమ్మ సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు ,కె శ్రీనివాసరావు ,జె ఉదయ్ కిరణ్ ,సిహెచ్ చిరంజీవి ,ఎం శ్రీనివాసరావు ముఠా యూనియన్ నాయకులు ఏ.శ్రీనివాసరావు, వెంకట్రావు ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి సుబ్బారావు, ఎం అంకమ్మరావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దాసరి రమేష్, కొండారెడ్డి , ఆనంద్ పాల్గొన్నారు.

ఒంగోలులో మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

మార్కాపురంలో బైక్‌ర్యాలీలో నేతలు

మార్కాపురం రూరల్: ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం.రఫీ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు కే సుబ్బరాయుడుపి రూబెన్, డి సోమయ్య, రాంబాబు ఎం వెంకటేశ్వర్లు అల్లూరయ్య జి హరి, రాజు, పుల్లయ్య, ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

బోనాల ప్రదర్శనలో మహిళలు

మహిళల సంక్షేమమే ధ్యేయం : మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. వైఎస్‌ఆర్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా మెప్మా మహిళా సంఘాల సభ్యులచే బోనాలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి చర్చి సెంటర్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహం వరకు మహిళలు బోనాలతో ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, మెప్మా సిటి మిషన్ మేనేజర్ కొండయ్య, మెప్మా రిసోర్సు పర్సన్‌లు, కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (ఐపిబిఎస్) శనివారం ఉదయం విడుదల చేసిన ప్రభుత్వ రంగ బ్యాంకుల క్లర్కు ఉద్యోగాల్లో మార్కాపురం విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక నేతాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన దూదేకుల ఖాదర్‌వలి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నందు క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

స్థానిక రామానుజన్ అకాడమి ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (రేస్) కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన విద్యార్థి కసుకుర్తి నవతేజ్ 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబిపిఎస్) విడుదల చేసిన ఫలితాలలో బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్‌గా ఎంపికైనట్లు ఆ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ వెల్లడించారు.

సైనికుల్లా పనిచేయాలి

గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం, పుల్లలచెరువు

ప్రజలకు మరింత చేరువై వారి మద్దతుతో 2024 ఎన్నికల్లో వైసీపీ జెండాను మరోసారి ఎగురవేసేలా సచివాలయ కన్వీనర్లు, గహసారథులు సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం పుల్లలచెరువులోని రైస్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు లేనిపోని ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. వాటిని తిప్పికొట్టాలని తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. వీటికి నిదర్శనం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను, మౌలిక సదుపాయాలను కల్పించారన్నారు. వీటిని ప్రజలకు వివరించి వారి మనసులను ఆకట్టుకునే విధంగా గహసారథులు, సచివాలయ కన్వీనర్లు పని చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ్మన్‌రెడ్డే మన భవిష్యత్తు అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలన్నారు. ప్రతి ఇంటికీ రాజకీయలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తున్నామనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రాబోవు ఎన్నికల్లో మీరే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇకపై 15 రోజులకు ఒకసారి సమీక్ష చేసుకుందామన్నారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని తెలిపారు. అనంతరం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజరు, జడ్పిటిసి వాగ్యా నాయక్, మండల సచివాలయ కన్వీనర్ దోమకాళ్ల వెంకటేశ్వర్లు, మండలంలోని వైసిపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కోటిరెడ్డి, గాలిరెడ్డి, సత్యనారాయణరెడ్డిచ లింగంగుంట్ల రాములు, కె జానకీరఘు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సురేష్

సిలువను ధ్వంసం చేసి..దాడులు

పెత్తందారులపై సబ్‌కలెక్టర్‌కు దళితుల ఫిర్యాదు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

క్రైస్తవులు అత్యంత విశ్వాసంగా భావించే సిలువను సైతం ధ్వంసం చేస్తూ దళితులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న అన్య మతస్తులు మరియు పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన సుమారు వంద మంది ఎస్సీ కాలనీ వాసులు స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అనాది కాలము నుండి చింతకుంట్ల కొండపై ప్రార్థనలు చేసుకుంటున్నామని, అదేవిధంగా వచ్చే శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలుచేసుకోవడానికి కొండపై శుభ్రం చేయుటకు వెళ్లగా అన్య మతస్తులు అడ్డుకొని భయభ్రాంతులకుగురిచేస్తూ భౌతిక దాడులకు సైతం పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులైన తమకు రక్షణ కల్పించాలని ఉప కలెక్టర్ ఎదుట దళితలు వాపోయారు. అలాంటి వారిపై చర్యలు తీసుకొని ప్రార్థనలు చేసుకున్నందుకు అనుమతులు ఇవ్వాలని ఉప కలెక్టర్‌ను కోరారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా ఆనాది నుండి వస్తున్న ఆచారాన్ని అడ్డుకొని, క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే సిలువను ధ్వంసం చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన ఉప కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ సమస్య గురించి స్థానిక అధికారులను అడిగి సమాచారం తెలుసుకొని మీకు తగిన విధంగా న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను ఉప కలెక్టర్‌కు దళిత సోదరులు అందజేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, చింతకుంట్ల గ్రామ ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

పదనిసలు..

సరిగమలూ.. పదనిసలూ.. ఇవి సంగీతంలోని కీలకమైన అంశాలు. ఇవి సరిగ్గా పలికితేనే సంగీతం వినసొంపుగా ఉంటుంది. లేకుంటే కర్ణకఠోరంగా ఉంటుంది. ఏ రంగంలోనైనా ఇదే వర్తిస్తుంది. అన్నీ సజావుగా సాగితేనే ముందుకుపోతాం. లేకుంటే అవరోధాలే. ఇపుడు పాలకపక్షంలో నేతలు పదనిసలు తొక్కుతున్నారు. స్వయంగా అధినేత..సిఎం జగన్ పర్యటనకే కొండపిలో అసమ్మతినేతలు డుమ్మా కొట్టారు.తామేంటో నిరూపించుకున్నారు. ఇన్‌చార్జి వరికూరి అశోక్‌బాబు తల్లి మరణిస్తే నివాళులు అర్పించేందుకు సిఎం వచ్చారు. ఆయన పర్యటనకే ఆ పార్టీలోని మండల స్థాయి నేతలు చాలా వరకూ దూరంగానే ఉన్నారు. అంటే ఇప్పటి వరకూ ఆడిన రాజకీయ ఆటలో గుర్తింపులేదని భావించో ఏమో తెలియదు గానీ.. నేరుగా సిఎం జగన్‌కే తమ అసమ్మతి తెలిసేలా చేశారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలపై జిల్లా నేతలూ ఆందోళన చెందారు. వాటిపై వివరణలు వినిపించాయి. ఏదేమైనా కొండపిలో పాలకపక్ష రాజకీయ చిత్రపటం ఎలా ఉందో విధితమైంది. ఇక గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు టిటిడి ఉన్నతాధికారి తీరును తప్పు పడుతూ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన తీవ్రస్థాయిలో టిటిడి ఈఓపై ధ్వజమెత్తారు. దానికి ఛైర్మన్ వైవీ స్పందించి వివరణ ఇవ్వాల్సి వచ్చింది. ఈ అసంతృప్తులకు కారణాలు తెరచాటు అనేకం ఉన్నాయి. ఏదో రూపంలో బయటకు వస్తున్నాయన్నది సత్యం. అధిష్టానం వీటిపై దృష్టిసారించినా ఎంత మేరకు సర్దుబాటు చేయగలిగిందనేదీ ప్రశ్న. ఎందుకంటే చాలా కాలంగానే అటు కొండపిలో గానీ, ఇటు గిద్దలూరులో గానీ ద్వితీయశ్రేణి నేతలు అసమ్మతిగానం వినిపిస్తున్నారు. ముఖ్యనేతలకు సవాలుగా మారారు. అధిష్టానం సరైన చికిత్స చేయనందునే ఇలాంటివి కొనసాగుతున్నాయన్నది పాలపక్షంలోని నేతల భావనగా ఉంది.

ముందస్తు రాగం తీవ్రమైంది. ఈ ఏడాది చివరిలోనే తెలంగాణాతో పాటు ఎన్నికలు రావచ్చనే సంకేతాలు పాలకపక్షం ఇచ్చింది. నిజంగానే ఎన్నికలు వస్తాయా? అందుకు ఏ పార్టీ వ్యూహం ఏమిటి? అన్నదే చర్చగా ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పాలకపక్షంలో కలవరాన్ని పెంచాయి. పరిస్థితి చేజారుతుందా? అనే చర్చతో ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితిని తెచ్చాయి. వ్యూహాత్మకంగానే ముందస్తు ఎన్నికల వ్యవహారం తెరపైకి వచ్చింది. దిగువస్థాయి నేతలకూ ఇదే సంకేతాలు వెళుతున్నాయి. అందుకు తగ్గట్టుగానే ప్రతిపక్షం కూడా ఎన్నికలకు సిద్ధమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఊపు తెలుగు దేశంలో ఉత్సాహాన్ని పెంచింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగానే ఉన్నారు. పాలకపక్ష నేతల తీరుపై భగ్గుమంటోన్న తెలుగుదేశం క్యాడర్‌లోనూ రాజకీయంగా వేడి పెరిగింది. ముందస్తు ఎన్నికలపైనే ఇపుడు చర్చ సాగుతోంది. అయితే ఎక్కడా స్పష్టత రాలేదు. నిజంగా ముందస్తు ఎన్నికలకు వెళతారా? లేక ఏఫ్రిల్ ఫూల్ అనుకోవాలా? అనేదీ చూడాలి.

వెలుగొండపై రాజకీయచర్చ నడిచింది. దీనికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులపై అన్ని రాజకీయపార్టీలూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాయి. దీనిపై అభివృద్ధి అధ్యయన వేదిక నేతృత్వంలో ప్రత్యేక సదస్సు జరిగింది. అన్ని పార్టీల రాష్ట్ర నేతలు, రైతుసంఘాల నేతలు హాజరయ్యారు. వెలుగొండపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపైనే చర్చ సాగింది. వెలుగొండకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయని, వీటితో పునరావాసం, ప్యాకేజీలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తక్షణం రూ.2 వేల కోట్లు ఇవ్వాలని అన్ని రాజకీయపార్టీల రాష్ట్ర నేతలు డిమాండు చేశారు. ఈ ఏడాది దీనిని ప్రారంభించాలని గడువు నిర్ణయించారు. ఇంత వరకూ నిధులు కేటాయించకుండా...ప్యాకేజీలు ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారన్నదీ ప్రశ్న. నిర్వాసితులను అక్కడే ఉంచి నీళ్లిస్తారా? అనేదీ ఆలోచించాలి. ఇంకా చెప్పాలంటే ఇందులో ఏమైనా జిమ్మిక్కు ఉందా?అనేదీ పరిశీలించాలి. ఎన్నికల నాటికి ఏదో రకంగా ప్రారంభించామనే కార్యక్రమాన్ని తతంగంగా నడపాలనే ఆలోచనలో పాలకపక్ష నేతలున్నారు. ఇది నిజంగా మేలు చేస్తుందా?అనేదీ చూసుకోవాల్సిందీ పాలకపక్షమే.

ప్రకృతి సమతుల్యత తప్పుతోంది. ఒక వైపు ఎండలు తీవ్రమవుతున్నాయి. తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది. మరోవైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల వల్ల పంటలకు నష్టం జరుగుతోంది. శనివారం నాడు కూడా అక్కడక్కడా వర్షాలు కురిశాయి. ఆఖరు దశలో ఉన్న పంటలకు నష్టం కలిగిస్తోంది. మిర్చి, పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాండూస్ తుఫానుకు వేసిన పంటలన్నీ పోగా మళ్లీ వేశారు. దీంతో పంటల దిగుబడి కూడా జాప్యమైంది. అనేక దిగుబడులు ఇంకా పొలాల్లోనే ఉన్నాయి. దాన్యం ఇంకా నూర్పిడి దశలోనే అనేక చోట్ల ఉంది. తడిచినందున నష్టం జరుగుతోంది.

ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. మళ్లీ పదోతరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. యంత్రాంగం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఇంటర్ పరీక్షలు మొత్తం మీద సజావుగానే సాగాయి. కరోనా అనంతరం ఇపుడు విద్యార్థులు చదువులపై కేంద్రీకరణ పెట్టారు. ఈ ఏడాది క్లాసులు బాగానే జరిగాయి. కరోనా సమయంలో పరీక్షలు లేకుండా పాసైన విద్యార్థులు ఉన్నత చదువుల్లోకి వెళ్లినా సబ్జెక్టులేక ఇక్కట్లు పడుతున్నారనే చర్చ ఉంది. పరీక్షలపై యంత్రాంగం బాగానే దృష్టి సారించింది. కలెక్టర్ దినేష్‌కుమార్ కేంద్రాలకు వెళ్లి పరిశీలన చేస్తున్నారు. పదోతరగతి పరీక్షలకు అన్ని జాగత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.